

మహబూబాబాద్ రూరల్: తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు

కొత్తగూడ : తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కురవి: గుడిసెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తెలంగాణ అస్థిత్వాన్నే మార్చిన సీఎం

బయ్యారం: తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- తెలంగాణ తల్లి విగ్రహం మార్పు సరికాదు
- బీఆర్ఎస్ నేతలు, జిల్లా వ్యాప్తంగా తెలంగాణ తల్లి చిత్రపటాలకు పాలాభిషేకం

మరిపెడ, డిసెంబర్10 : తెలంగాణ ప్రజల మనోభాలను కించపరుస్తూ, ఎందరో మహానుభావులు తమ మేధస్సుతో రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసి సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ అస్థిత్వాన్ని మార్చేశాడని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావుతో కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రమాత విగ్రహాన్ని చూసినా దేవతామూర్తిగా దర్శనమిస్తుందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం కూడా అలానే ఉండేదన్నారు. ఉద్యమ కాలం నుంచి తెలంగాణ తల్లి చేతిలో ఉన్న బతుకమ్మను తొలగించి చేతి గుర్తుతో ఉన్న విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, బతుకమ్మ లేకుండా తెలంగాణ తల్లి ఎలా ఉంటుందని మండిపడ్డారు. కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్‌పర్సన్ గుగులోత్ సింధూ ర, నాయకులు అచ్యుత్‌రావు, మాజీ ప్రజాప్రతినిధులు తాళ్లపలి శ్రీనివాస్, గాదె అశోక్‌రెడ్డి, మంగపతిరావు, తాళ్లపల్లి రఘు, రవీందర్, మాణిక్యం, రాంసింగ్, ధారసింగ్, చెన్నరెడ్డి, రాంపెల్లి రవి, గంధసిరి కృష్ణ, కాలూనాయక్, శ్రీనివాస్, మక్సూద్, వెంకన్న, కౌన్సిలర్లు భిక్షం, పరశురాములు, హతిరాం, కిషన్‌నాయక్, బాలాజీనాయక్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో ప్రజల అరిగోస

మహబూబాబాద్ రూరల్ : కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అస్థిత్వాన్ని ప్రశ్నార్థకంగా మార్చిందని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మహబూబాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ సబ్బండ వర్గాలు అభివృద్ధి చెందేలా సంక్షేమ పథకాలను అమలు చేశాడని, సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం పేదలకు లాభం జరిగే ఒక్క పథకాన్ని అమలు చేయడం లేదన్నారు. ఎంతో గొప్పగా తయారు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి మరో విగ్రహం పెట్టారని, రానున్న రోజుల్లో ప్రజలు రేవంత్‌రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, ఎండీ ఫరీద్, నాయిని రంజిత్‌కుమార్, కత్తుల ఎలెందర్, రామచంద్రూ నాయక్, నవీన్, దామూనాయక్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డికి పతనం తప్పదు..

నర్సింహులపేట : తెలంగాణ తల్లిని అవమానించిన కాంగ్రెస్ సర్కారు, రేవంత్‌రెడ్డికి పతనం తప్పదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణలో కేసీఆర్ గుర్తులను చెరిపేయడం ఎవరితరం కాదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు, జాటోత్ దేవేందర్, సువీర్‌రెడ్డి, సత్తిరెడ్డి, రమేశ్, మధురెడ్డి నర్సయ్య, వెంకన్న, వీరస్వామి, రామన్న, జగదీశ్వర్, విక్రమ్, సురేశ్, వేదయ్య, రాంబాబు పాల్గొన్నారు.

తెలంగాణపై కుట్రలు

కురవి : తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట లాలయ్య అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మండల కేంద్రంలోని గుడి సెంటర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ రాజకీయ కుట్రలను తెలంగాణ సమాజం గమనిస్తున్నదని, సరియైన సమయంలో గుణపాఠం చెబుతుందన్నారు. కార్యక్రమంలో బజ్జూరి పిచ్చిరెడ్డి, గుగులోత్ రవి, నర్సయ్య, నర్సింహారావు, భాస్కర్, బోజునాయక్, రాజునాయక్, ఐలి నరహరి, నాగయ్య, గుగులోత్ నెహ్రూ, రాములు, విజయ్, కృష్ణమూర్తి, ఇమ్మాన్యూయేల్, భద్రు, ఇరుగు వెంకన్న, కిన్నెర మల్లయ్య పాల్గొన్నారు.

ప్రజలే బుద్ధి చెబుతారు..

డోర్నకల్ : సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని మాజీ ఎంపీపీ ధరంసోత్ బాలూనాయక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చినందుకు నిరసనగా మంగళవారం డోర్నకల్ గాంధీసెంటర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బాలూనాయక్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఒక్క పథకం కూడా అమలు చేయలేదన్నారు. రైతులకు ఇంకా పూర్తిగా రుణమాఫీ కాలేదన్నారు. కార్యక్రమంలో మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, పీఏసీఎస్ చైర్మన్ భిక్షంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు శరత్‌బాబు, పోటు జనార్ధన్, మాజీ సర్పంచ్‌లు పాండూనాయక్, బోయినపల్లి వెం కన్న, అంజయ్య, శ్రీనివాస్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రాంభద్రం, అజిత్‌మియా, నాయకులు వెంకటేశ్వర్లు, యశోధర్‌జైన్, ఉపేందర్, రమేశ్, బాబు, సతీశ్, చంటి, వెంకట్రామ్, గౌస్, ప్రశాంత్, పిట్టల శ్రీను, అర్జున్, మల్లేశం పాల్గొన్నారు.

తెలంగాణ తల్లికి పాలాభిషేకం

కొత్తగూడ : తెలంగాణ తల్లి చేతిలో ఉన్న బతుకమ్మ, కిరీటం, కాళ్ల కడియాలు, ఆభరణాలను తీసేసి, తెలంగాణ తల్లిని అవమానపర్చిన సీఎం రేవంత్‌రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు అన్నారు. ఈ మేరకు కొత్తగూడ మండల కేంద్రంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి ఆయన పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో కొత్తగూడ మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి, మాజీ సర్పంచ్ బానోత్ సుగుణాకిషన్‌నాయక్, నారాయణ, అజ్మీరా రజితారమేశ్‌నాయక్, మాజీ ఎంపీటీసీలు సంతోషరాణీవెంకటేష్, స్వప్నాలింగన్న, గ్రామ అధ్యక్షుడు బాలకొమురు, బొల్లు రవి, వీరస్వామి, నాయకులు వెంకన్న, వెంకటేశ్వర్లు, రాజన్న, సురేష్, సదయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలకు అవమానం

బయ్యారం: తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం తెలంగాణ ప్రజలకు అవమానమని బీఆర్ఎస్ నాయకులు అంగోత్ శ్రీకాంత్‌నాయక్,గంగుల సత్యనారాయణ, ఐలయ్య అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని కాకతీయనగర్‌లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనూనాయక్, బైగళ్ల వీరబాబు, శివాజీ, రేఖాయాకయ్య, గుగులోత్ గిరిబాబు, ఉదయ్, రమేశ్ పాల్గొన్నారు.

తెలంగాణ తల్లికి పాలాభిషేకం

దంతాలపల్లి : తెలంగాణ తల్లి విగ్రహం మార్పును నిరసిస్తూ మంగళవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు మండలకేంద్రంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు, యూత్ అధ్యక్షుడు కిశోర్‌కుమార్, నాయకులు మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీలు వెంకన్న, రమణారెడ్డి, వెంకట్‌రెడ్డి, సోమేశ్వర్, రాములు, అంజయ్య, శ్రవణ్, సురేశ్, రామ్మూర్తి, గణేశ్, శ్రీను, రాము, కృష్ణ పాల్గొన్నారు.

సీఎం అనాలోచిత నిర్ణయం

పెద్దవంగర/తొర్రూరు : తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చి, తెలంగాణ అస్థిత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి అనాలోచన విధానానికి నిదర్శమని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మాజీ దేవస్థాన చైర్మన్ రామచంద్రయ్య శర్మ అన్నారు. మంగళవారం పెద్దవంగర, తొర్రూరులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పీ తూర్పాటి చిన్న అంజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సీతారాములు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ శ్రీనివాసరావు, నాయకులు కాలూనాయక్, ఐలయ్య, నాగరాజు, వెంకన్న, మయూరి వెంకన్న, తూర్పాటి రవి, తదితరులు పాల్గొన్నారు.



నర్సింహులపేట: తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

దంతాలపల్లి: పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తొర్రూరు: తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న నేతలు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **BANDA RAJANI** (Old Name) R/o H.No.31-3-806, Road No. 10/B, Parimila Colony, Near Waddepally Church, Hanumakonda District-506370 T.G. Changed my name as **KOMATI RAJANI** (New Name).
NTW-458

CHANGE OF NAME

I, **MOHAMMED HANEEFUDDIN S/o Late. MOHAMMED MUNEERUDDIN,** R/o H.No: 16-11-451/44, Chinthal, Warangal, Warangal Dist. TG, My father name Changed from **MUNEERUDDIN** to **Late. MOHAMMED MUNEERUDDIN** for all purpose.
NTW-000

WANTED

jobs Apply Now!

త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

రుణమాఫీ పేరుతో మోసం

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

ఇనుగుర్తి, డిసెంబర్10 : రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని బీఆర్ఎస్ ఇనుగుర్తి గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించి, తహసీల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ భగవాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేసిందని, వెంటనే ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఇనుగుర్తి మండల కేంద్రంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లో 1800 మంది రైతులు రుణం తీసుకోగా, కేవలం 695మందికి మాత్రమే రుణమాఫీ అయ్యిందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రామ్మూర్తి, జయపాల్‌రెడ్డి, జాటోత్ అరుణాహరిచంద్, మాజీ ఎంపీటీసీలు పింగిలి రజితాశ్రీనివాస్, మాలోత్ మంజులా మంగ్యనాయక్, చిన్ననాగారం అధ్యక్షుడు మద్దెల సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

25క్వింటాళ్ల బియ్యం పట్టివేత

నర్సింహులపేట, డిసెంబర్ 10 : అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేశ్ తెలిపారు. మంగళవారం పెద్దనాగారం గ్రామంలో వాహనాలు తనిఖీలు చేస్తుండగా, ఆటోలో 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉండడంతో ఆటో, బియ్యాన్ని సీజ్ చేసి, నరేశ్, జాటోత్ సురేశ్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నాలుగు రోడ్ల కూడలిలో తవ్వకాలు

గుప్త నిధుల కోసమా.. మావోయిస్టుల పనా..!

కొత్తగూడ, డిసెంబర్ 10 : కొత్తగూడ మండలం గుండంపల్లి గ్రామంలో కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయం సమీపంలోని తిమ్మాపురం క్రాస్ రోడ్డు, నాలుగు రోడ్ల కూడలి వద్ద జేసీబీతో అర్ధరాత్రి తవ్వకాలు చేపట్టారు. ఈ తవ్వకాలు పలు అనుమానాలకు తావిస్తున్నాయి. గుప్త నిధుల కోసం కొంతమంది దుండగులు కలిసి చేసినా పనా.., లేదంటే వారోత్సవాల సందర్భంగా చేసినా పనా అని పలువురు చర్చించుకుంటున్నారు. శబ్దం రావడంతోనే గుండంపల్లి గ్రామానికి చెందిన ఒకరు చూసి గ్రామస్తులకు సమాచారం అందించారు. గ్రామస్తులంతా వెళ్లే లోపే అక్కడి నుంచి దుండగులు పరారయ్యారు.

తిమ్మాపూర్ క్రాస్‌రోడ్డు వద్ద తవ్వకాలు

కాటమయ్య రక్షణ కవచాలను అందించాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 10 : కల్లుగీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచాలను అందించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరమణ కోరారు. పట్టణంలో మంగళవారం నిర్వహించిన కల్లుగీత కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కొంతమందికి మాత్రమే రక్షణ కవచాలను అందించి మిగతా వారికి ఇవ్వకపోవడంతో ఇబ్బందిపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌని వెంకన్న, మోహన్, ఉప్పలయ్య, యాకన్న పాల్గొన్నారు.

దాడి ఘటనలో ఒకరికి మూడేళ్లు జైలు శిక్ష

మహబూబాబాద్ రూరల్ : మహిళపై కత్తితో దాడి చేసిన ఘటనలో ఒకరికి మూడేళ్లు జైలు శిక్ష విధించారు. కోర్ట్ కానిస్టేబుల్ సంపత్‌రెడ్డి కథనం ప్రకారం.. పట్టణంలోని చేపల మార్కెట్ కాలనీకి చెందిన చామకూరి స్వరూపకు వ్యవసాయ భూమి ఉన్నది. భూమి విషయంలో 2018లో పట్టణంలోని వెంకట్రామ థియేటర్ ఏరియాలో ఉండే గట్టు రమేశ్‌కు మధ్య గొడవ జరిగి, ఆమెపై రమేశ్ కత్తితో దాడి చేశాడని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్సై అరుణ్‌కుమార్ కేసు నమోదు చేశాడు. 2019న కేసు చార్జ్‌షీట్ చేసి 9 మంది సాక్షులతో కోర్టులో ప్రవేశపెట్టారు. పీపీ సంతోషిని సాక్షాలతో కోర్ట్‌లో వాదనలు వినిపించింది. మంగళవారం వాదనలు విన్న సీనియర్ సివిల్ జడ్జి సురేశ్ నిందితుడికి మూడేళ్లు జైలు శిక్ష, రూ.5వేల జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారు.

మెడికల్ షాప్‌లో చోరీ

మహబూబాబాద్ రూరల్ : పట్టణంలోని ఓ మెడికల్ షాప్‌లో సోమవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. సీఐ దేవేందర్ కథనం ప్రకారం.. పట్టణంలోని హనుమంతరావు స్తూపం వద్ద శ్రీకాంత్ మెడికల్ షాప్‌లో చోరీ జరగడంతో, బాధితుడు శ్రీకాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. క్లూస్ టీం, సీసీ కెమెరాలతో దర్యాప్తు చేశారు. నెక్కొండ మండలం పెద్దనాగారానికి చెందిన బానోత్ దస్రుగా గుర్తించారు. మెడికల్ షాప్‌లో రూ.6 వేలు చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. అతడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

జాబితాపై అభ్యంతరాలు స్వీకరించాలి

మహబూబాబాద్ రూరల్ : గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల జాబితాపై ఏమైనా అభ్యంతరాలుంటే స్వీకరించాలని అదనపు కలెక్టర్ వీరబ్రహ్మచారి సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీల్లో పోలింగ్ కేంద్రాల జాబితా డ్రాఫ్ట్‌ను ప్రదర్శించామని, ప్రజల అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. అన్ని మండల పరిషత్ ఆఫీస్‌ల్లో సమావేశాలు నిర్వహించాలని ఎంపీడీవోలను ఆదేశించారు.

పకడ్బందీగా గ్రూప్-2 పరీక్షలు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 10 : జిల్లాలో ఈ నెల 15, 16న రెండు రోజులపాటు జరిగే గ్రూప్-2 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టోప్పో అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 7,470 మంది అభ్యర్థులకు 21 కేంద్రాలను సిద్ధం చేవామన్నారు. కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. సెంటర్ల వద్ద నిరంతరం విద్యుత్ ఉండేలా శానిటేషన్ పనులు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు కృష్ణవేణి, గణేశ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో ఒకరి మృతి

డోర్నకల్ : విద్యుదాఘాతంతో ఒకరు మృతి చెందిన ఘటన ఫకీరాతండా జీపీ తుల్యతండాలో మంగళవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం... తుల్యతండాకు చెందిన సుక్య (50) పొలం పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చింది. ఇనుప తీగపై దుస్తులు ఆరేస్తూ, ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఇటీవలే మృతి చెందింది. మృతుడు సుక్య, కుమారుడు ఉన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 10: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని జడ్పీసీఈవో పురుషోత్తం అన్నారు. సీఎంకప్ క్రీడల్లో భాగంగా మంగళవారం మండలంలోని రెడ్యాల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. సందర్భంగా జడ్పీసీఈవో మాట్లాడుతూ.. ఆధునిక ప్రపంచంలో క్రీడలకు అత్యంత ప్రాధాన్యం ఉందని, విద్య, ఉద్యోగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘుపతిరెడ్డి, హెచ్ఎం సక్రు, పీడీ మోహన్‌నాయక్, సెక్రటరీలు విక్రమ్, కుటుంబరావు, నరేశ్, మయూరి విద్యార్థులు పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలి

మహబూబాబాద్ రూరల్ డిసెంబర్ 10 : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ్‌సారథి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధి 19వ వార్డులోని మార్వాడీ సత్రంలో చిదిరాల జ్ఞానేశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని అనేక కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు లేవని, విద్యుత్, తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. నిరంతరం ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారథి, పెరుగు కుమార్, నవీన్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 10 : అన్ని డిపోల్లో ఆర్టీసీ బస్సుల సంఖ్యను వెంటనే పెంచాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మీ పేరుతో పథకం పెట్టి అనేక రూట్లలో బస్సులను రద్దు చేసిందని, దీంతో విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. హైదరాబాద్‌లోని బస్సు భవన్ వద్ద నేడు నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యం, పైండ్ల యాకయ్య, సత్యం, రంగయ్య పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 10 : అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆశా కార్యకర్తలు తమ వేతనాలను పెంచాలని చలో హైదరాబాద్ కార్యక్రమం చేపడితే, అర్ధరాత్రి నుంచి నాయకులను అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలాంటి ధోరణిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాజు, రాజమౌళి, నాగన్న పాల్గొన్నారు.

ఒకరిపై కేసు నమోదు

డోర్నకల్:భూమి కొనుగోలు విషయంలో ఒకరిపై డోర్నకల్ పోలీసు స్టేషన్‌లో ఛీటింగ్ కేసు నమోదైనది. ఎస్సై వంశీధర్ కథనం ప్రకారం.... ముల్కలపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు రెండు ఎకరాల భూమిని అదే గ్రామానికి చెందిన రామారావు మధ్యవర్తిగా ఉండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గుంపాడు మండలం ఇరువెండి గ్రామానికి చెందిన సతీశ్‌కు అమ్మించాడు. సతీశ్ 1/4వ వంతు డబ్బులు ఆంజనేయులుకు ఇచ్చాడు. సతీశ్ భూమిని సర్వే చేయించగా 2ఎకరాల్లో 17 గుంటలు ప్రభుత్వ భూమి అని తేలింది. దీంతో డబ్బులివ్వాలని అడిగినా సతీశ్ స్పందించకపోవడంతో తనను ఛీటింగ్ చేశారని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అవకతవకలపై విచారణ చేపట్టాలి

బయ్యారం, డ్వాక్రా రుణాల విషయంలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టి, తమకు న్యాయం చేయాలని బాలాజీపేటకు చెందిన డ్వాక్రా మహిళలు జీపీ కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన చేశారు. డ్వాక్రా గ్రూపుల లావాదేవీలు చూసే వీవోఏ లోన్లపై అదనంగా డబ్బులు తీసుకుంటూ అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పలుమార్లు సీసీ, ఏపీఎంకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. తమకు న్యాయం చేయాలని మహిళలు కోరారు.

పల్లె దవాఖానలో సిబ్బంది నియమించాలి

గార్ల : పినిరెడ్డిగూడెం పల్లె దవాఖానలో వైద్యసిబ్బంది నియమించాలని సీపీఎం నాయకులు పల్లె దవాఖాన ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. వైద్య సిబ్బంది లేక రోగులు ఇబ్బంది పడుతున్నారని, తక్షణమే వైద్యసిబ్బందిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకటేశ్వర్లు, నాగమణి, కొండయ్య, బాల, సీతారాం, ఉపేందర్, సురేశ్ పాల్గొన్నారు.

అదుపు తప్పి బోల్తాపడిన లారీ

మరిపెడ, డిసెంబర్10 : అదుపు తప్పి లారీ బోల్తా పడిన ఘటన మంగళవారం మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సమీపంలో వరంగల్- ఖమ్మం రాష్ట్ర రహదారిపై జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. పెద్దవంగర మండల నుంచి ధాన్యంతో లారీ మరిపెడ మండల కేంద్రంలోని ఓ మిల్లుకు వస్తుండగా, గురుకుల పాఠశాల సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది. లారీలో డ్రైవర్ హైమద్ ఒక్కరే ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రాష్ట్ర రహదారిపై ఉన్న గుంతలను పూడ్చి ప్రమాదాలను నివ